ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -80 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 1 జనవరి 2025


## Santhiram Medical College & General Hospital

NH-40, Nandyal, Kurnool-Dist, A.P

www.santhirammedicalcollege.com



### ALL SPECIALITIES UNDER ONE ROOF

- Anaesthesiology
- Dermatology
- ENT
- General Medicine
- General Surgery
- OBG & Gynaecology
- Opthalmology
- Orthopaedics
- Paediatrics
- Psychiatry
- Trichology Centre
- Pulmonology
- Radiology
- Cardiology
- Cardiotheracic and Vasular surgery
- Endocrinology
- Gastroenterology
- Nephrology
- Neurology
- Neuro Surgery
- Plastic Surgery
- Oncology
- Urology

EHS SCHEME

### Facilities :

* 1.5 Tesla MRI
* 32 Slice CT Scan
* Modular Operation Theaters
* LASIK Surgery
* ICU's with ventilator
* 24 hrs Emergency Services
* 24 hrs blood bank

24/7 EMERGENCY SERVICE

* Emergency Cardiac Care 24/7
* Performed 5000 Heart procedures (Angiogram & Angioplasty)
* Dialysis
* 24hrs Trauma care
* Advanced laboratory

Contact : 9121022077, 9866308872, 9866348446



శ్రీ ఆకుమల్ల మహానంది గారు
Retired Post Master
హరిజనవాడ, నంద్యాల.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

Contact No:9550487351, 8333088351
Ph: 08514-241351

## AMC Computer Educational Institute

Software Training & Development

Sponsored by : Akumalla Mahanandi and Chandra Mohan Educational & Rural Development Society (R.No. 180/2009)

D.No:25-681, Opp: TTD Kalayana Mandapam, Srinivasanagar, NANDYAL- 518501.

- Basics
- MS-DOS
- Windows
- MS-Office
- Data Structures
- Oracle
- C, C++ , Java
- Visual Basics
- UNIX
- COBOL
- HTML
- Auto CAD
- Advance Courses
- Tally Package
- Photoshop
- Internet Concepts
- Certificate Courses
- DCA & ADCA
- PGDCA
- DTP

We offer subject wise Classes for B.C.A., M.C.A. and B.Tech students.



శ్రీ ఆకుమల్ల చంద్ర మోహన్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరహక్కుల సంఘం (ఉమ్మడి కర్నూలు జిల్లా)
హరిజనవాడ, నంద్యాల.

ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -81 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 1 జనవరి 2025

# రేషన్ బియ్యం అక్రమరవాణాపై
# సిట్ లో మార్పులు

**కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా**

**ఇటీవల వినీత్ బ్రిజ్ లాల్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు**

**సిట్ లోని నలుగురు డీఎస్పీలపై అభ్యంతరాలు**

**నలుగురినీ తొలగించిన ఏపీ ప్రభుత్వం**

**కొత్త సిట్ లో పౌరసరఫరాల శాఖ అధికారులకు చోటు**



డిసెంబర్31ఆంధ్ర ప్రగతి
కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు తరలిపోతుండడంపై ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో... సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వరరావు, డీఎస్పీలు బాలసుందరరావు, అశోక్ వర్ధన్, రత్తయ్య, గోవిందరావులతో ఈ సిట్ ను ఏర్పాటు చేశారు. అయితే, ఈ సిట్ లోని నలుగురు డీఎస్పీల నియామకం పట్ల తీవ్ర విమర్శలు వచ్చాయి. వారిపై అభ్యంతరాల నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం తాజాగా ఈ సిట్ లో మార్పులు చేస్తూ కొత్త సిట్ ను ప్రకటించింది. వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలోనే ఈ కొత్త సిట్ పనిచేస్తుంది. ఇందులో సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వరరావు, బీసీ సంక్షేమశాఖ కాకినాడ ఈడీ శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమశాఖ కర్నూలు ఆర్జేడీ రోహిణి, విజయనగరం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మధుసూదన్ రావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ బాలసరసర్వతి సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. తాజా సిట్ లో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ హోదా అధికారులు ఉన్నారు. కొత్త సిట్ లో పౌరసరఫరాల శాఖ అధికారులకు కూడా స్థానం కల్పించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో నమోదైన 13 ఎఫ్ఐఆర్ లపై సిట్ దర్యాప్తు జరపనుంది.

# ప్రజలే హైకమాండ్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (డిసెంబరు 31) పల్నాడు జిల్లా యల్లమందలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి స్వయంగా పింఛన్ లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తలుచుకుంటే ఏదైనా సాధ్యం చేస్తారని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ అని పేర్కొన్నారు.

- నాకు హైకమాండ్ ఎవరూ లేరు: సీఎం చంద్రబాబు
- పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ
- ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం చంద్రబాబు
- గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు హాజరు
- అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు .
- వైసిపిపై విరుచుకుపడ్డ చంద్రబాబు
- అయిదు కోట్ల ప్రజల కోసం కష్టపడుతున్నా.
- పరదాలు లేవు, ఆటంకాలు లేవు..
- నేరుగా ప్రజలతో మమేకం అవుతున్నా..
- అయిదు కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అన్న ఎపి సిఎం




నరసరావుపేట డిసెంబర్31ఆంధ్ర ప్రగతి
కూటమి గెలిస్తే ఏమీ చేయలేరంటూ కొంతమంది అబద్ధపు ప్రచారాలు సాగించారని, ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంటే వారు ర్వలేకపోతున్నట్లు సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలు టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ప్రజాస్వామ్యంలో ప్రజలు ఏమైనా చేయగలరని నిరూపించారన్నారు. తాను కష్టపడేది కేవలం ఐదు కోట్ల ప్రజల కోసమే నన్న చంద్రబాబు, సీఎం హోదాలో తాను సాదాసీదాగా వచ్చానన్నారు.
పల్నాడు జిల్లా యల్లమంద లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. తాను పర్యటనలకు వచ్చినా, పరదాలు కట్టలేదన్నారు. కాఫీ పెట్టడం పెద్ద కష్టం కాదని ఆడవాళ్లు ఉద్యోగం చేసి వస్తే భర్త కాఫీ పెడితే ఇద్దరూ తాగొచ్చు కదా అంటూ చంద్రబాబు అనగానే, సభలో నవ్వులు విరబూశాయి.

మిగతా 3లో

## పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట

**గోడౌన్ లో బియ్యం మాయమైన వ్యవహారంలో పేర్ని నానిపై కేసు నమోదు**

**పేర్ని నానిపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం**

**తదుపరి విచారణ సోమవారానికి వాయిదా**



3లో

## ఇక చరిత్రలోకి జారుకున్న 2024
## కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం

**నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు - తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం**




3లో

## ప్రజాభిష్టమే

**కూటమి ప్రభుత్వ లక్ష్యం..!**

**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



4లో

## మద్యం దుకాణదారులకు మార్జిన్ పెంపు



3లో

**ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష**

**రిటైల్ షాపుల మార్జిన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచుతూ నిర్ణయం**

**గీత కులాలకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపుపై నిర్ణయం**

## ఎపిలో పలువురు ఐఎఎస్‌లకు పదోన్నతులు

**సురేష్‌కుమార్, సాల్మన్ ఆరోక్యరాజ్‌లకు ముఖ్య కార్యదర్శి హోదా**

అమరావతి,డిసెంబర్31ఆంధ్ర ప్రగతి
సీనియర్ ఐఏఎస్ అధికారులు సురేష్‌కుమార్, సాల్మన్ ఆరోక్యరాజ్‌లకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2000 బ్యాచ్‌కి చెందిన ఈ ఇద్దరు అధికారులకు ముఖ్య కార్యదర్శి హోదా కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్యకార్యదర్శిగా సురేష్ కుమార్‌ను రీడిజిగ్నేట్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సాల్మన్ ఆరోక్యరాజ్ ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్‌లకు కార్యదర్శి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సీఎంవోలో సహాయ కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రాకు అక్కడే సీఎంవో కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. వీరపాండ్యన్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా కొనసాగనున్నారు. కడప జిల్లా కలెక్టర్‌గానే శ్రీధర్‌ను కొనసాగిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఐపీఎస్ అధికారులు విక్రాంత్ పాటిల్, సిద్దార్థ్ కౌశల్‌కు పదోన్నతి కల్పించారు.

## సమిష్టి కృషితో వికసిత భారత్

**కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ**

న్యూఢిల్లీ,డిసెంబర్31ఆంధ్ర ప్రగతి
నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.





# ప్రజలే హైకమాండ్

(మొదటి పేజీ తరువాయి)

గత ఐదేళ్ల ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. కనీసం నవ్వలేని పరిస్థితి లో ప్రజలున్నారన్నారు.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని, మీ ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన తాము పింఛను పెంచి ఇప్పుడు ఇంటింటికీ వచ్చి అందిస్తున్నామని చెప్పారు.. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్ లో పించన్ అందజేస్తే అధికారులకు మెమో ఇస్తామని హెచ్చరించారు.

పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నామని అంటూ . ఐదు కోట్ల మంది ప్రజల కోసమే తాను కష్టపడుతున్నానని ఉద్వేగంతో చెప్పారు.. తానకు అయిదు కోట్ల మంది ఎంపి ప్రజలే హైకమాండ్ అని అన్నారు.. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో తానొక ప్రాణ స్నేహితుడిగా ఉండి వాళ్లను కాపాడుకుంటానని చెప్పారు. తాను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే తన ఆలోచన అని పేర్కొన్నారు%పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారన్నారు. ప్రతిఒక్క కార్యకర్తకు తాము న్యాయం చేస్తామని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.అనంతరం చంద్రబాబు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు బయలుదేరి వెళ్లారు.

# పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్31::

రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. ఆయన్ను ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్నినాని చుట్టు ఉచ్చు బిగిస్తోంది. బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఏపీ హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ వేశారు. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పేర్నినానిని ఏ6 గా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు. వైకాపా హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అ÷-దదెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేసు విచారణలో భాగంగా సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే గోడౌన్ మేనేజర్ మానస తేజాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోటిరెడ్డి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే బియ్యం మాయం అయినట్లు తనపై అనుమానం రాకుండా ముందుగానే కోటిరెడ్డి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. సోమవారం కృష్ణాజిల్లా కోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ కేసులో పోలీస్ విచారణకు సహకరించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ మేరకు న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. బందరు మండలం పోట్లపాలెంలో సమీపంలో పేర్ని నాని తన భార్య జయసుధ పేరు మీద.. బఫర్ గోడౌన్ నిర్మించారు. అయితే వార్షిక తనిఖీల్లో భాగంగా ఇటీవల ఆ గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే గోడౌన్‌లో ఉన్న బియ్యం నిల్వకు.. అధికారిక పత్రాల్లో ఉన్న నిల్వలకు భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని భార్యను వివరణ కోరారు. వే బ్రిడ్జ్ సరిగ్గా పని చేయడం లేదంటూ.. తొలుత పేర్ని నాని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పేర్ని జయసుధకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. దాంతో బియ్యం షార్టేజ్‌కు సంబంధించి.. 1.79 కోట్ల డీడీని ప్రభుత్వానికి ఆమె చెల్లించారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అందులోభాగంగా గోడౌన్‌లో మొత్తం 378 మెట్రిక్ టన్నుల బియ్యం షార్టేజ్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదనంగా మరో రూ. 1.67 కోట్లు చెల్లించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై పేర్ని కుటుంబం ఎలా స్పందిస్తుందనే చర్చ జిల్లాలో వాడి వేడిగా నడుస్తోంది. వార్షిక తనిఖీల్లో పేర్ని నాని సతీమణికి సంబంధించిన గోడౌన్లలో రేషన్ బియ్యం మాయం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాదు.. ఈ బియ్యం మాయం కేసులో తమ తప్పు ఒప్పుకున్నట్లుగా ప్రభుత్వానికి కోట్లాది రూపాయిలు సైతం చెల్లించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మరింది. అలాగే ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ సాగుతోన్న సమయంలో.. మాజీ మంత్రి పేర్ని నాని సరైన రీతిలో స్పందించక పోవడం పట్ల విమర్శలు సైతం వెల్లువెత్తాయి.

# మద్యం దుకాణదారులకు మార్జిన్ పెంపు

**ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

**రిటైల్ షాపుల మార్జిన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి**

**గీత కులాలకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపుపై నిర్ణయం**



మద్యం దుకాణదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్ ను పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్ ను తెలంగాణలో ఇచ్చినట్లు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది.ఇవాళ చంద్రబాబు ఎక్సైజ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సీఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడంపైనా చర్చించారు. ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని... అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు. అయినా సరే తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సీఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్ ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి... నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024
# కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం

**నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం**

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్31:

ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది.




న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.






ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 1 జనవరి 2025

# ప్రజాభిష్టమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

-6 నెలల పాలనలో నిరూపించాం.

-మాటలు కాదు చేతల ప్రభుత్వమే ఎన్డీఏ ప్రభుత్వ ఘనత.

-మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట.

-రాయలసీమను అన్ని రంగాలలో అగ్ర భాగాన నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం.

-కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చారిత్రాత్మకం.

-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్31:

ఐదేళ్ల జగన్ అరాచక పాలనపై తీవ్రమైన విరక్తి, వ్యతిరేకతతో వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి కూటమి ప్రభుత్వానికి ఏ ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలు తిరుగులేని మెజార్టీతో పట్టం కట్టారో అందుకు అనుగుణంగా ప్రజాభిష్టం మేరకే కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. 2025 ఆంగ్లనామ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి ఫరూక్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు.మాటలు కాదు చేతల ప్రభుత్వమే ఎన్డీఏ ప్రభుత్వ ఘనత అని సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి రాజధాని, రాయలసీమ ప్రాంత ముఖద్వారం కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ను ఏర్పాటుకు శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి గౌరవ రాష్ట్ర హైకోర్టు ద్వారా కేంద్రానికి పంపడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.రాయలసీమను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుపుతామన్న సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టుబడి అధికారంలోకి వచ్చిన 6 నెలల వ్యవధిలోనే హైకోర్టు బెంచ్ ని కర్నూల్ లో ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ లో ఆమోదముద్ర వేసిన వెంటనే శాసనసభ,శాసనమండలిలో కూడా తీర్మానంను ప్రవేశపెట్టి ఆమోదించడం రాయలసీమ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం జరిగిందన్నారు.

హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై తీర్మానాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా రాయలసీమ వాసిగా, స్థానికునిగా రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హోదాలో శాసనసభ, శాసనమండలి లో ప్రవేశపెట్టడం,2024 సంవత్సరం తనకు మర్చిపోలేని జ్ఞాపకాన్ని మిగిల్చిందని ఫరూక్ పేర్కొన్నారు.మూడు రాజధానుల పేరుతో దగా దగా2014-2019 టిడిపి ప్రభుత్వం హయాంలో కర్నూల్ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మూడు రాజధానులు,కర్నూల్ ను న్యాయ రాజధాని అంటూ ప్రగల్బాలు పలికి రాయలసీమ ప్రాంత ప్రజలను మభ్య పెట్టారని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు.ఐదేళ్ల లో గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, 30 ఏళ్లు వెనక్కి నెట్టిందని విమర్శించారు.ఏపీలో అన్ని రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించి అరాచక పాలన సాగించిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని విమర్శించారు.టిడిపి ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను కక్ష సాధింపుతో ప్రజా వేదికను కూల్చడం నుంచి రివర్స్ టెండర్రింగ్ పేరుతో పనులన్నింటినీ నిలిపివేసి, వేధింపుల రాజకీయాలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడిందని ధ్వజమెత్తారు.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వం పై, విరక్తితో కూటమికి రాష్ట్ర ప్రజలంతా తిరుగులేని మెజార్టీ ఇచ్చి, జగన్ పార్టీకి కేవలం 11 సీట్లను ఇచ్చి రాష్ట్ర ప్రజానీకం తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి సాగనంపారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా, అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు.

ఐదేళ్ల గత ప్రభుత్వ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తో 6 నెలల్లోనే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనకు చర్యలు, విద్యా వైద్య రంగాల అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం, రాష్ట్రంలోని అన్ని కులాల సంక్షేమమే లక్ష్యంగా, పాలనాపరమైన విధానంలో కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులను కేటాయించడం జరిగింది అన్నారు.ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్రం నుండి వెళ్లిపోయిన పెట్టుబడిదారులు, పారిశ్రామిక దిగ్గజ సంస్థలన్నీ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకంతో తిరిగి ఏపీ లోకి క్యూ కట్టడం ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనం అని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం పూర్తిగా నేల చూపులు చూసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనారిటీల సంక్షేమానికి తిరిగి జీవం పోయడం జరిగిందని పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన పథకాలకు కూడా వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయని కారణంగా ఏపీకి తీవ్ర నష్టం చేకూరిందని , దీన్ని సరిదిద్దేందుకు కేంద్రం నుంచి తిరిగి నిధులను రప్పించుకునేందుకు రాష్ట్రం తరఫున వాటాలను కూటమి ప్రభుత్వం ఒక ప్రణాళికాబద్ధంగా విడుదల చేయడం జరుగుతున్నదని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు.

ప్రతినెల మొదటి తేదీన నే ఉద్యోగులకు జీతాలు చెల్లింపులు, పింఛన్ దారులకు ఇంటింటికి వెళ్లి నగదు రూపంలో ఇవ్వడం, ఎవరైనా ఒక నెల, రెండో నెల పింఛన్ తీసుకోలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ.. ఒకేసారి మూడు నెలల పింఛన్ తీసుకునే విధంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ0 మార్పులు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర%శీ%లోని మైనార్టీ వర్గాల సంక్షేమానికి బడ్జెట్లో రూ. 4300 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు.రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో కృషి చేస్తున్నదని అన్నారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే ప్రజల మనసులను చూరగొంటూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుంటే కొందరు జీర్ణించుకోలేక పనిగట్టుకుని విమర్శలు చేస్తు%శీ%డటం వారి అవివేకానికి నిదర్శనమని, రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. గత ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఆ పార్టీ నాయకుల్లో ఇంకా మార్పు రాలేదని, సోషల్ మీడియా ద్వారా లేనిపోని విమర్శలు చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతుండడం రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని మంత్రి పేర్కొన్నారు.కొత్త సంవత్సరం 2025 లో సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రెట్టించిన ఉత్సాహంతో , ప్రజల ఇస్తున్న భరోసాతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## నాపరాతి పరిశ్రమలు మూత పడకుండా కాపాడుకుంటాం

-మీ న్యాయమైన డిమాండ్ సీఎం దృష్టికి తీసుకెళ్లుతాం.

-నాపరాతి పరిశ్రమ యాజమాన్యం దీక్షలు విరమింప జేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

ఆంధ్ర ప్రగతి
నంద్యాల జిల్లా డిసెంబర్ 31:

నంద్యాల జిల్లాలో నాపరాతి పరిశ్రమలు మూతపడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, మీ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని పోతామని, 10 రోజులుగా బేతంచెర్ల మైనింగ్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షలు విరమించాలని నాపరాతి పరిశ్రమల యాజమాన్యంను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు కోరగా మంగళవారం దీక్షలు విరమించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వల్లే నాపరాతి పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జీవో నెంబర్ 42 మైనింగ్ యాక్ట్ కన్సిడరేషన్ ఫీజు వల్ల నంద్యాల జిల్లాలోని నాపరాతి పరిశ్రమలకు కష్టాలు వచ్చాయని, ఈ జీవో వల్ల కన్సిడరేషన్ ఫీజు మూడేళ్ళ తర్వాత మొత్తం చెల్లించే వరకు రాయల్టీలను ఆపడం వల్ల ముడిసరుకు లేక నాపరాతి పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందన్నారు. గ్రైనెట్, టైల్స్ నుంచి నాపరాతికి గట్టి పోటీ ఉందని, ఈ పరిస్థితిలో కన్సిడరేషన్ చార్జీలు వేయడం సరికాదని, జీవో నెంబర్ 42 ను రద్దు చేసి నాపరాతి పరిశ్రమలు ఆదుకోవాలని దీక్ష చేస్తున్న వారు ఎంపీ బైరెడ్డి శబరి దృష్టికి తెచ్చారు.10 రోజులుగా దీక్షలు చేస్తున్నా వారికీ భరోసా ఇవ్వడానికే మేము మీ దీక్ష శిభిరం వద్దకు వచ్చామని, మా ప్రభుత్వం అధికారంలో ఉన్నా మీ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చూపేందుకు దైర్యం గా మీ ముందుకు



వచ్చామని, ఎక్కడ అన్యాయం జరిగిన తాను వెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి చెప్పడంతో ఒక్కసారిగా దీక్ష శిబిరంలో హర్షద్వానాలు మొగాయి. కొందరు ఆరోపిస్తున్నట్లు మా ముఖ్యమంత్రి చంద్రబాబు గాని, తాము గాని ఏ సీ గదుల్లో కూర్చోవడం లేదని రోడ్లపై తిరుగుతూ ప్రజల సమస్యలు పరిష్కారం చేసేందుకే కష్టపాడుతున్నామని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా సమస్య ఉన్న చోటికే వెళ్లి వాటిని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామని, మాపై నమ్మకం ఉంచి దీక్ష విరమించాలని ఎంపీ శబరి కోరడంతో నాపరాతి పరిశ్రమల యాజమాన్యం అంగీకారం చెప్పడంతో ఎంపీ శబరి నిమ్మరసం అందించి దీక్షలు విరమింపజేశారు.

## పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త ఏడాది సంబరం.

-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు డిసెంబర్ 31:

అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త సంవత్సరం సంబరం చేసుకున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నందికొట్కూరు పట్టణం, ముచ్చుమర్రి గ్రామాలలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఏడాదికి ఒక రోజు ముందే అర్హులకు పెన్షన్ అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపిన విజనరీ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దివ్యాంగులు, వితంతు, వృద్ధులు, ఒంటరి మహిలు, గీత, నేత,డప్పు కళాకారులు, ఫిషరీస్ తదితర అర్హులైన వారందరికీ టీడీపీ ప్రభుత్వం పెన్షన్ అందించి వారి ఇళ్లలో ఆనందాన్ని అందించిందని, చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వానికి పెన్షన్ దారులు అండగా నిలువాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## వక్ఫ్ ఆస్తులకు ఎస్.పి కార్యాలయాలకు ఇవ్వటం ససేమిరా ఒప్పుకోము

నంద్యాల ముస్లిం జేఏసి

ఆంధ్ర ప్రగతి
నంద్యాల డిసెంబర్ 31:




నంద్యాలలో ముస్లిం మైనార్టీలకు సంభందించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినందుక నంద్యాల ముస్లిం జేఏసి ఆ.ప్ర మైనార్టీ శాఖ అమాత్యులు శ్రీ ఎన్.ఎండి ఫరూక్ కు అభినందనలు తెలిపారు. అయితే వక్ఫ్ కు సంబంధించిన ఆస్తులు జిల్లా పోలీసు కార్యాలయాలకు ఇవ్వటానికి ప్రభుత్వం సన్నద్ధం కావటం శోచనీయమని దీనిపై ముస్లీములు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారని జేఏసి నాయకులు మంత్రి ముందు ఉంచారు. నంద్యాల ముస్లిం మనోభావాలను గౌరవిస్తు వక్ఫ్ ఆస్తులను ధారాదత్తం చేయడం నివారించాలని మంత్రిని అభ్యర్థించారు. ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తులు ఇప్పటికే అన్యాక్రాంతం అయ్యాయని ఉన్న ఆస్తుల్లో ముస్లిం సంక్షేమానికి అవసరమైన ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని, నంద్యాల ముస్లింల భావాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని పోయి ముస్లింల మనసు గెలవాలని కోరారు. నంద్యాల ముస్లింలు వక్ఫ్ ఆస్తులు ఎస్పీ కార్యాలయానికి ఇవ్వటానికి ససేమ ఒప్పుకోరని ఎస్.పితెలిపారు. ఈ అభ్యర్ధన జేఏసి నాయకులు గౌరవం మంత్రి కి వినతి పత్రం సమర్పించారు.

## ఒకరోజు ముందుగానే ఫించన్ల పంపిణీ.. చరిత్రలో నిలిచిపోతుంది..!

-పులిమద్ది గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ డిసెంబర్ 31:

రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో ఇంటి వద్దకే వచ్చి, డిసెంబర్ 31 వ తారీఖునే పింఛన్ ను పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.

ఫించన్ దారులతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతు చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఫించన్ ఎంత వస్థోంది, సమస్యలు ఏమైనా ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం 40 ఎళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని, ఇచ్చిన మాటలన్ని తప్పి జగన్ మాట, మడమ తిప్పేసారన్నారు, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలెట్టాడని, సంక్షేమం తో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి



రాగానే ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. అలాగే ప్రతి నెల 1 వ తేదీ టౌన్ లలో , గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ఒక పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత కష్టమైన ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. టీడీపీ ఈ ఆరు నెలల పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, మహిళలకు



ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు సౌకర్యం కల్పించామని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి కష్టపడతారని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, ఎస్ ఆర్ బి సి డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నయాబ్ మహమ్మద్ ఫయాజ్, అమర్నాథ్ రెడ్డి , కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , పోలూరు జోగిరెడ్డి , జేయుడు , ప్రభుత్వ అధికారులు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ సమానత్వం ప్రజాస్వామ్యం ప్రగతి బాటలో ముందడుగు వేద్దాం.




ఆంధ్ర ప్రగతి ఆత్మకూర్ డిసెంబర్ 31: స్వేచ్ఛ సామరస్యం సమానత్వం ప్రజల మధ్యన నెల కొన్నప్పుడే ఏ అభివృద్ధికైనా ప్రయోజనం సుస్థిరత తోడ్పాటు అవుతాయని నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం ఇదే అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్,మండల కార్యదర్శి పి సుధాకర్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవన్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మనమంతా భారతీయులం హిందూ ముస్లిం క్రైస్తవులు ఎవరైనా భరతమాత ముద్దుబిడ్డలే దేశ సమైక్యత మతసామరస్యం వెలివిరి యాలని 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం అనే కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గాన పురోగమనం వైపు నడిపించే బదులు ఆ విలువలకు తూట్లు పడుతూ దేశాన్ని తిరోగమన దిశలో నడిపించే ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయని అన్నారు. బిజెపి నేతృత్వంలోనే కేంద్ర ప్రభుత్వం వాటి ఆధీనంలో ఉండే వివిధ వ్యవస్థలు వారిని వెనుక నుండి నడిపిస్తున్న సంఘ పరివారం తోడ్పాటు అందిస్తున్నాయని అన్నారు. మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి రాష్ట్రానికి ఉన్న హక్కులను సాధించుకోవడానికి మనమంతా సమైక్యంగా పాటుపడదాం సమైక్యతకు విఘాతం కలిగించే విద్వేషపూరిత భావోద్వేగాలను మన దరిచేర నివ్వద్దని తెలుగు జాతి మనది నిండుగా వెలుగు జాతి మనది అని మనలో ప్రతి ఒక్కరూ గర్వపడేలా నడుద్దాం గడప లోపలే మతం గడప దాటితే భారతీయులం అన్న సహెూదర భావంతో నూతన సంవత్సరంలో ముందడుగు వేద్దామని సిపిఎం పార్టీ కోరుతుంది . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ సురేంద్ర, షేక్ ఇస్మాయిల్,వీరన్న, నాయకులు ఏ.కిరణ్, ఆశీర్వాదం,శీను, తదితరులు పాల్గొన్నారు.

# చండీగర్ విద్యుత్ డిస్కంలో ప్రైవేటీకరణను ఆపాలని జరిగే పోరాటానికి మద్దతు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 31:
హర్యానా రాష్ట్ర రాజధాని చండీగర్ విద్యుత్ డిస్కం ను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని జిల్లా విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం,సిఐటియు నాయకులు జైలాన్,వెంకట్రావు,హుస్సేన్,వీరితోపాటు మరికొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రైవేటీకరణ పైనే వేగంగా అడుగులు వేస్తుందని, ఇప్పటికే చండీగర్ విద్యుత్ డిస్కం ను నిర్లక్ష్యం చేసి విద్యుత్ డిస్కం ల నష్టానికి గురిచేసి ఇప్పుడు నష్టాలు వస్తున్నాయని ప్రైవేటీకరణ చేస్తున్నామని చెప్పడం దుర్మార్గమని,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా డిస్కం లో పనిచేసేటువంటి 500 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 500 మందికి పైగా కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన చేస్తున్న ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమని, దేశవ్యాప్తంగా చండీగర్ విద్యుత్ కార్మికుల కు సిఐటియు అండగా నిలబడుతుందని, రాబోయే కాలంలో అన్ని రాష్ట్రాలలోని డిస్కం లను ప్రైవేటీకరణ చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పావులు కలుపుతుందని, కనుక దేశవ్యాప్తంగా విద్యుత్ కార్మికులంతా ఐక్యమై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని లేకుంటే ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని, రాబోయే కాలంలో అన్ని రాష్ట్రాల డిస్కములను ప్రైవేటీకరణ చేయకుండా ఉండాలంటే చండీగర్ విద్యుత్ కార్మికులకు అండగా నిలబడాలని అన్నారు.

# జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయండి

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 31:
జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ముఖ్య కూడలి ప్రదేశాలు, ప్రధాన కార్యాలయాల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ డీఎంహెఓ డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరుళ్ళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరెండెంట్ జిలాని, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత 21 రోజుల వ్యవధిలోపు డెలివరీ అయిన ఆసుపత్రిలోనే మెడికల్ ఆఫీసర్ నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని పొందవచ్చే అంశాన్ని ప్రజలందరికీ తెలిసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా తల్లి పేరును రిజిస్టర్ లో నమోదు చేయించుకుని సంవత్సరంలోగా పుట్టిన సర్టిఫికెట్ ను సంబంధిత ఆసుపత్రి నుండి పొందే అవకాశాన్ని కూడా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండడంతో పాటు సచివాలయాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే మరణిస్తారో ఆయా ప్రదేశం నుండే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మరణాల నమోదు రిజిస్టర్ కూడా స్మశానవాటికల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం చేయకుండా నిర్ణీత వ్యవధిలోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# కుబ్రా షాది ఖానా పున నిర్మాణం కొరకు 90 లక్షలు మంజూరు.

## -రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 31:
నంద్యాల పట్టణము సాయిబాబా నగర్ లో గల కుబ్రా షాది ఖానా తొలగించి పున నిర్మాణం కొరకు రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారూఖ్ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ని సబిహా పర్వీన్ ఆర్ సి. ఈ/58/డి ఎం డబ్ల్యూ ఓ/కర్నూల్/24 తేదీ 21/12/2024 జారీ చేశారని నంద్యాల జిల్లా ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షుడు హాఫిజ్ అంజాద్బాషా సిద్ధిఖి తెలిపారు.స్థానిక టిడిపి కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫారూఖ్ చేతులు మీదుగా కోబ్రా షాది ఖానా పూర్ణ నిర్మాణం కొరకు మంజూరు చేసిన 90 లక్షల జీవో కాపీను అంజాద్బాషా సిద్ధికి అందుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీ సౌకర్యం కొరకు సాయిబాబా నగర్ లో ప్రస్తుతం ఉన్న కుబ్రా షాదీ ఖాన్ ను తొలగించి పునర్నిర్మానం కొరుకు 90 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, అవసరమైనచో 50 లక్షల మేరకు మంజూరు చేయుటకు సంసిద్ధమన్నారు.ఈ సందర్భంగా హాఫిజ్ అంజద్ భాషసిద్ధిఖి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కొరకు ఎల్లప్పుడు ముందు ఉండే మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర మంత్రి కుబ్రా షాది ఖానాకు 90 లక్షలు మంజూరు చేసినందువలన నంద్యాల పట్టణము ముస్లిం మైనారిటీ వర్గాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీ సంక్షేమ కొరకు ఇలాగే సహాయ సహకారాలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ద్వారా అందుతాయని ఆశిస్తూ ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సబిహా పర్వీన్, ఇమాముల సంఘం నాయకులు, కరీముల్లా, అబ్దుల్ గని, మహబూబ్ బాషా, మహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.ం

# గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి,రమేష్ కుమార్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 31:
నంద్యాల మండలంలోని గ్రామాల్లో ప్రజలకు మౌలిక సమస్యలైనా రోడ్లు డ్రైనేజీ కాలువలు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు పెన్షన్లు, దళితులకు స్మశాన లకు స్థలాలు, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి, రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నంద్యాల సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు రామయ్య అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో చాలా సమస్యలు తిష్టవేశాయని చాలా గ్రామాల్లో రోడ్ల సమస్య సైడ్ కాలువ లేక మురుగునీరు నిలువ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వెంటనే గ్రామాల్లో సైడ్ నిర్మించాలని అలాగే గత ప్రభుత్వ హయంలో ఇచ్చిన జగనన్న కాలనీలలో సమస్యలు తిష్ట వేశాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని వెంటనే రోడ్ల సౌకర్యం అలాగే కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించాలని అలాగే నంద్యాల మండలం పాండురంగాపురం మజరా గ్రామమైన బాబూజీ నగర్ గ్రామంలో ఇంతవరకు స్మశానం లేకపోవడం చాలా అన్యాయమని దాదాపు 500 కుటుంబాలు అక్కడ నివసిస్తున్నారని అందరూ నిరుపేదలే కాబట్టే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని ఆ గ్రామంలో స్మశానానికి స్థలం కేటాయించాలని అలాగే చాలామందికి ఇళ్ల స్థలాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అలాగే వృద్ధాప్య వితంతు పెన్షన్లు ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలను కలుపుకొని ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు ఈ మండల కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ నంద్యాల రూరల్ కార్యదర్శి వి బాల వెంకట్ కమిటీ సభ్యులు రత్నమయ్య, కృష్ణ, సునీత, జయన్న, శ్రీనివాస గౌడ్ నాగేంద్రలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు రెండు నెలల పొడిగింపు

## -నంద్యాలజిల్లా కలెక్టర్ జి రాజకుమారి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 31:
రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల (గుర్తింపు కార్డు) గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ఏడాది డిసెంబర్ 31వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగిసినందున మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేసిన 38వార్డుటిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు

## -పండుగ వేళ పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే ఆయన లక్ష్యం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 31:నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో లో నూతన సంవత్సరం పురస్కరించుకొని ముస్లిం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుగ్గ రాముడు మాట్లాడుతూ వార్డు నందు ఎన్ ఎండి ఫరూక్ విజయానికి కృషి చేసిన మహిళలు వీరు అని వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ నూతన సంవత్సరం సందర్భంగా ఆయన చేతుల మీదుగా వారికి చీరలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే వార్డు ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుమారుడు తాటికొండ మహేష్ బాబు వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నూతన డైరీ ని ఆవిష్కరణ మంత్రి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి
నంద్యాల డిసెంబర్ 31:
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నూతన డైరీ 2025 ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఉద్యోగులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం డిస్కం వర్కింగ్ ప్రెసిడెంట్ బి.నాగన్న ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ వి.రమణయ్య నంద్యాల డివిజన్ నాయకులు సి.మనోహర్ ఎం.శ్రీనివాసులు ఎస్.కరిముల్లా కె.మురళీమోహన్ మరియు ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# పెరుగుతున్న క్యాన్సర్ పేషెంట్లు

## ప్రభుత్వ పరంగా అందని సంపూర్ణ వైద్యం ప్రైవేట్ ఆస్పత్రలకు వెళ్లలేక మృత్యువాత

విజయవాడ,:
ఇటీవలి కాలంలో క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగు తుండడం కలవరపెడుతున్నది.అందులో చాలా మందికి పూర్తి స్థాయిలో వైద్యం అందక మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వైద్య చికిత్స కోసం ఖర్చు భరించే స్థోమత లేకపోవడం.. ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే పరిస్థితి లేకపోవడం నిరుపేద రోగుల ప్రాణాల మీదకు వస్తున్నది.
ఈ నేపథ్యంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడం ముఖ్యం. క్యాన్సర్ కారకాలపైనా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోక్యాన్సర్ రోగుల సంఖ్యం టేటా పెరుగుతున్నది. ప్రభుత్వ ప్రధాన దవాఖానతోపాటు వివిధ ప్రైవేట్ వైద్యశాలల్లో ఏటా చికిత్స పొందుతున్న రోగులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతున్నది. గతంతో పోలిస్తే ఇప్పుడు క్యాన్సర్ ఆస్పత్రులు కిటకిటాడుతున్నాయి. అలాగే వ్యాధి ఎంతలా విస్తరిస్తున్నదో నివేదికలను బట్టి అర్థమవుతుంది. క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న క్రమంలో స్థానికంగా ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో లేక నిరుపేద రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స



చేయించుకుంటే ఆర్థిక భారం తప్పడం లేదు. క్యాన్సర్ సోకిన నిరుపేదలైతే చికిత్స చేయించుకునే స్థోమత లేక, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ దవాఖానలకు వెళ్లలేక మృత్యువాత పడుతున్నారు. చికిత్స పొందుతున్న రోగుల్లో ఏటా వేలల్లో మరణాలు సంభవిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ మునుపటిలా ప్రాణాంతకం కాదని, మొదటి దశలో గుర్తించి సరైన వైద్యం చేయించుకుంటే నయమయ్యే అవకాశమున్నదని వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యాధిని ప్రాథమిక స్థాయిలో గుర్తించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ప్రభుత్వ దవాఖానలో పూర్తి స్థాయిలో వైద్యం అందించే పరిస్థితి లేక ప్రైవేట్ క్యాన్సర్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. చాలా మంది అక్కడికి వెళ్లలేక వ్యాధిని నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకునే స్థోమత లేక పోవడంతో మహిళలు చాలా మంది క్యాన్సర్ వ్యాధిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. మహిళల్లో ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఒరాల్ క్యాన్సర్ వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇక పురుషుల్లోనూ స్కిన్, బోన్, గొంతు, స్టమక్, పెద్దపేగు వంటి క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు మహిళల్లోనూ ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తున్నది. క్యాన్సర్ చికిత్స అందించేందుకు వైద్య విధానంలో పలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా క్యాన్సర్‌ను ఉన్న స్టేజీలోనే ఉంచే విధంగా పాటి కీమోథెరపీ, నయం చేసేందుకు ఇమ్యూనోథెరపీ పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. తక్షణమే జిల్లాకో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు. క్యాన్సర్ రోగులు పెరుగుతున్న నేపథ్యంలో సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటుకు కేంద్రం కూడా ముందుకు రావాల్సి ఉంది. క్యాన్సర్‌కు పూర్తి స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందిస్తే నిరుపేద రోగులపై ఆర్థిక భారం పడకుండా ఉంటుంది.

# రెండు ఎకరాల చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారు?: గుడివాడ అమర్ నాథ్

**సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారన్ విమర్శ**

**తమ పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని వ్యాఖ్య**

**వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులకు ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం ఏమయిందని అమర్ నాథ్ ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచి అమలు చేస్తారని అడిగారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇస్తామని చెప్పామని... ఇప్పటి నుంచి ప్రభుత్వంపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు. తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మోసాలను ఎండగడతామని అన్నారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ఉన్న తేడా ఏమిటనే విషయాన్ని ఈ ఆరు నెలల్లోనే ప్రజలు గుర్తించారని అమర్ నాథ్ చెప్పారు. ఇచ్చిన మాటను తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని... కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు.
తన పాలనలో జగన్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అమర్ నాథ్ కొనియాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని చెప్పారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కితాబిచ్చారు.



ఐదేళ్లలో ప్రజల ఖాతాల్లో రూ. 2.75 లక్షల కోట్లు వేశారని చెప్పారు. త్వరలోనే జగన్ జిల్లాల పర్యటనను చేపడతారని తెలిపారు. తాము చేపడుతున్న ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని చెప్పారు. దేశంలోనే ధనిక సీఎంగా చంద్రబాబు పేరు సంపాదించారని అమర్ నాథ్ అన్నారు. రెండు ఎకరాల ఆసామి చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉంగరం, వాచ్ పెట్టుకోనంత మాత్రాన చంద్రబాబుకు ఆస్తులు లేవంటే ఎవరూ నమ్మరని అన్నారు. ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు ముందే స్టీల్ ప్లాంట్ పై తమ వైఖరి ఏమిటో కూటమి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇస్రో ప్రయోగం విజయవంతంతో
# చంద్రబాబు హర్షం



అమరావతి: ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వి-సి 60 మిషన్ మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కక్ష్యలో స్పేస్ డాకింగ్ ప్రయోగం విజయవంతం అవడం ఆర్బిటాల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందన్నారు. ఇది మానవ సహిత అంతరిక్ష యానానికి, ఉపగ్రహాల మెయింటినెన్స్‌కు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ మిషన్ సక్సెస్ కావడంతో చంద్రయాన్ 4, చంద్రుని నమూనాలతో తిరిగి రావడం, భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి లక్ష్యాలకు మరింత చేరువ చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# చిత్తూరు జడ్పీ సమావేశంలో ఉద్రిక్తత

## కూటమి, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం

చిత్తూరు,: చిత్తూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రసాభాసగా మారింది. కూటమి సభ్యులు, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. టీడీపీ సభ్యులపై పరుష పదజాలం తో వైసీపీ సభ్యులు దూసుకెళ్లారు. నిధుల పంపిణీ పనుల కేటాయింపులు వైసీపీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ సమావేశంలో ఆ పార్టీ సభ్యులు వాదనకు దిగారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో మండల సర్వసభ్య సమావేశాలను జరగనీయకుండా కూటమి శ్రేణులు అడ్డుకుంటున్నాయంటూ వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు కోర్టు కు వెళ్లి అనుమతులు తెచ్చుకుని సమావేశాలు నిర్వహించాలనుకున్న కత్తులు, కర్రలతో సమావేశంలో జరగనీకుండా కూటమి శ్రేణులు అడ్డుకుంటున్నారన్న వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం తరహాలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగించడం లేదని టీడీపీ ఎమ్మెల్యేలు ఎదురుదాడికి దిగారు. పుంగనూరుకు చంద్రబాబును రానీయకుండా అడ్డుకున్న సంస్కృతి వైసీపీది కాదా అంటూ టీడీపీ సభ్యుల ఎదురుదాడితో వైసీపీ శ్రేణులు వెనక్కి తగ్గారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నిబంధనల ప్రకారమే అభివృద్ధి జరిగిందా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమేనా అంటూ టీడీపీ సభ్యులు సవాల్ విసిరారు.

# చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస

బాపట్ల,:: బాపట్లలోని చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. డ్రైనేజీ మురుగు కాల్వ పూడికలు సరిగ్గా తీయడం లేదంటూ వైసీపీ కౌన్సిలర్ రాములు చైర్మన్ శ్రీనివాసరావుకు వినతి చేశారు. ఎమ్మెల్యే కొండయ్య సారథ్యంలో డ్రైనేజీ పనులు చురుగ్గా సాగుతున్నాయని టీడీపీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈ అంశంపై కౌన్సిల్ సమావేశంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుందకుంది. సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొనడంతో సభను చైర్మన్ శ్రీనివాసరావు అర్ధాంతరంగా వాయిదా వేశారు.



# కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం
తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

# ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ

### తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

### మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

హైదరాబాద్,: ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

### రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ

### యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం

### సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ



హైదరాబాద్,:
తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.
కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

# విభిన్నంగా హనుమజ్జయంతి

### తమిళ నాట వింత సంస్కృతి

చెన్నై,:
హిందువులు జరుపుకునే పండగలలో హనుమాన్ జయంతి ఒకటి. అయితే ఈ హనుమాన్ జయంతిని ఒకొక్క రాష్ట్రంలో ఒకోక్క సారి జరుపుకుంటారు. తాజాగా తమిళనాడులోని ప్రముఖ నమక్కల్ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం 18 అడుగుల పొడవుతో దేశంలోనే పొడవైన హనుమాన్ విగ్రహాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ భారీ హనుమాన్ విగ్రహం ఏక శిలా విగ్రహం. ఇది 5వ శతాబ్దం నాటిదని నమ్మకం. ఈ ఆలయాన్ని ద్రావిడ శైలిలో పాండ్య పాలకులు నిర్మించారు. ఆలయ గర్భాలయానికి పైకప్పు ఉండదు. ఆంజనేయుడు తన నడుములో ఖడ్గాన్ని ధరించి సాలిగ్రామంతో చేసిన మాల చేతపట్టుకుని భక్తులకు దర్శనం ఇస్తాడు. దక్షిణ భారతదేశంలో హనుమంతుడి ఆలయాల్లో వడమాల నైవేద్యం ప్రసిద్ధి చెందింది. అయితే ఇలా వడలను స్వామికి నైవేద్యంగా సమర్పించడం వెనుక పురాణ కథ ఉంది. హనుమంతుడు చిన్నతనంలో.. బాల భానుడి చూసి.. అది తినే వస్తువుగా భావించి ఇష్టపడి.. సూర్యుడిని పట్టుకోవడానికి ఆకాశంలో ఎగురుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో రాహు గ్రహం.. గ్రహణం కోసం సూర్యుడిని పట్టుకోవడానికి వస్తున్నాడు. ఇరువు ఒకే సమయంలో సూర్యుడి వైపు పయనించడం మొదలు పెట్టినా.. ఈ రేసులో, హనుమంతుడు, వాయు నందనుడు సులభంగా గెలిచాడు. బాల హనుమంతుని శౌర్యం చూసిన



రాహువు హనుమంతుడిని మెచ్చుకున్నాడు. అంతేకాదు హనుమంతుడికి ఒక వరం ఇచ్చాడు. హనుమంతుడిని పూజించే వారు మినప పప్పుతో చేసిన ఆహారాన్ని నైవేద్యంగా సమర్పిస్తే రాహు దోషం నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నాడు. అయితే అలా సమర్పించే మినప పప్పు ప్రసాదం ఎలా ఉండాలో కూడా వివరించాడు. అందుకనే హనుమాన్ ఆలయాల్లో వడమాలలను భక్తులు సమర్పిస్తారు. అయితే ఈ వడమాలలోని వడల సంఖ్యకు నియమాలు లేవు.వాయుపుత్రుడి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు. భారీ వడమాలను స్వామివారికి సమర్పించారు.మిళనాడులోని సేలం సమీపంలోని నమక్కల్ లో ఉన్న హనుమంతుడి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి భారీ వడ మాలను సమర్పిమ్చారు. హనుమాన్ జయంతి వేడుకల నేపధ్యంలో మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. స్వామివారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఇక్కడ ఉన్న ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ప్రతి ఏడాది మార్గశిర నెల తొలి నక్షత్రం రోజున నిర్వహిస్తారు. వేకువజామున 18 అడుగుల పొడవున్న స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేయడంతో పాటు 1,00,008 వడల తో తయారు చేసిన మాలను అలంకరించారు. విశేష పూజల అనంతరం కర్పూర హారతినిచ్చారు. మధ్యాహ్నం కొబ్బరి నూనె, పాలు, పెరుగు, చందనం, శనగ పిండి, పంచామృతంతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆంజనేయ స్వామికి ముత్తంగి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో తిరుమలలో ఏర్పాట్లు ముమ్మరం

### జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు

### భక్తులు భారీగా తరలివస్తారని అంచనా

### జనవరి 9 నుంచి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ



వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో తిరుమలలో 2025 జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. 10 రోజుల పాటు సాగే వైకుంఠ ద్వార దర్శనాల కోసం, సర్వదర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద టీటీడీ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. టీటీడీ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లు, షెడ్లు, బారికేడ్లు, తాగునీరు, టాయిలెట్లు, భద్రత తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. కాగా, జనవరి 10, 11, 12 తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనం కోసం జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతి, తిరుమలలో టోకెన్లు జారీ చేస్తారు. తిరుపతిలోని 8 కేంద్రాల్లో 87 కౌంటర్లు, తిరుమలలోని 4 కౌంటర్ల ద్వారా మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు. ఇక మిగిలిన రోజుల్లో (జనవరి 13 నుంచి 19 వరకు) వైకుంఠ ద్వార దర్శనం కొరకు జనవరి 12, 13, 14, 15, 16, 17, 18 తేదీల్లో టోకెన్లు జారీ చేస్తారు. టోకెన్లు ఉన్నవారు మాత్రమే దర్శనానికి రావాలని టీటీడీ స్పష్టం చేసింది. అదే సమయంలో, వైకుంఠ ద్వార దర్శనం జరిగే 10 రోజుల పాటు సిఫార్సు లేఖలను అనుతించబోమని టీటీడీ ఇప్పటికే ప్రకటించింది. అయితే, ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తే మాత్రం వారిని దర్శనానికి అనుమతించనున్నారు. ఇక, పసిబిడ్డల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ దళాల సిబ్బంది, ఎన్నారై తదితర కేటగిరీల భక్తులకు ప్రత్యేక దర్శనాలను కూడా ఈ 10 రోజుల పాటు రద్దు చేశారు.

# తెలుగు ప్రజలకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు

### : ఏపీ సీఎం చంద్రబాబు



ఏపీ సీఎం చంద్రబాబు తెలుగు ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. తెలుగు ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. "2025లో మీకు ఆనందకర, ఆరోగ్యకరమైన జీవితం లభించాలని కోరుకుంటున్నాను. 2024లో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం... అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పనిచేస్తోంది. కేవలం 6 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలను ఆవిష్కృతం చేశాం.
పేదల భవిష్యత్ కు భరోసా ఇస్తూ పెన్షన్ల మొత్తాన్ని పెంచాం. ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లోనే చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపాం. ప్రయాణాలు సాఫీగా సాగాలని రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం. నూతన పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికాం.
కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోంది. స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారమే లక్ష్యంగా 10 సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని, ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరి సహకారంతో చేసి చూపిస్తాం... మీ అందరికీ మరోసారి హ్యాపీ న్యూ ఇయర్ 2025" అంటూ చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఆందోళనకరంగా ఆహార ద్రవ్యోల్బణం

### పెరుగుతున్న ధరలతో సామాన్యలకు కష్టం

### దిగజారుతున్న జీవన ప్రమాణాలపై నిర్లక్ష్యం

న్యూఢిల్లీ,: ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై మాత్రం అబద్దాలు చెబుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేక పోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. దేశంలో ఆహార పదార్థాల ధరలు ఠారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా



కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం.పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశిరచిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది.ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు
ధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్యోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా-ఉదారవాద విధానాలే అందుకు కారణం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# 'అన్‌స్టాపబుల్' షో షూటింగ్‌లో పాల్గొన్న రామ్‌చరణ్..!

నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా చేస్తున్న ప్రముఖ టాక్ షో అన్‌స్టాపబుల్‌కు ఎంతటి ప్రజాదరణ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైనశైలిలో గెస్టులను ఇంటర్వ్యూ చేస్తూ బాలయ్య అదరగొడుతుంటారు. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్నీ ఈ టాక్ షో.. ఇటీవలే నాలుగో సీజన్ ప్రారంభించింది. ఇక ఈ షోలో తమ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ నటులు విచ్చేసి సందడి చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో వెంకటేశ్, అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు పాల్గొని సందడి చేశారు. ఇక ఈ టాక్ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా సందడి చేయబోతున్నారు. తాజాగా ఈ ఎపిసోడ్ విషయమై కీలక అప్ డేట్ కూడా వచ్చింది. 'ఆహా' ఓటీటీ సంస్థ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా అధికారిక ప్రకటన చేసింది. 'ఒరేయ్ చిట్టి .. బాబు వస్తున్నాడు .. రీసౌండ్ ఇండియా అంతా వినిపించేలా చేయండి' అంటూ ఆహా 'ఎక్స్' ద్వారా ప్రకటించింది. దీంతో నందమూరి, మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, జనవరి 10న విడుదలవుతున్న 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రమోషన్‌లో భాగంగా చరణ్ అన్ స్టాపబుల్ షోకు విచ్చేస్తున్నట్లు సమాచారం.
ఇక రామ్ చరణ్ ఈ టాక్ షో షూటింగ్‌కి వెళ్తున్న ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తన కారు నుంచి దిగి షూటింగ్ లో పాల్గొనేందుకు గ్లోబల్ స్టార్ వెళ్తుండడం ఫొటోల్లో ఉంది. ఈ సందర్భంగా అక్కడి వారికి రామ్ చరణ్ అభివాదం చేయడం ఫొటోల్లో కనిపించింది. దీంతో నందమూరి, మెగా అభిమానులు ఈ ఎపిసోడ్ ఎప్పుడు ప్రసారం అవుతుందా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జాన్వీ హృదయాన్ని కదిలించిన చిత్రమిది!

ఇటీవల రిలీజ్ అయిన కోలీవుడ్ చిత్రం అమరన్ భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. శివ కార్తికేయన్, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. శివ కార్తికేయన్ కెరీర్ లో తొలి భారీ చిత్రమిది. తమిళ్ తో పాటు తెలుగు ఆడియన్స్ ను మెప్పించిన చిత్రంగా నిలిచింది. మేజర్ వరదరాజ్ ముకుందన్ జీవిత కథ ఆధరంగా రాజ్ కుమార్ పెరియా స్వామి కమర్శియల్ గా మలిచిన తీరు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ఈ విజయంలో రాజ్ కుమార్ కి బాలీవుడ్ లో కూడా మంచి అవకాశాలు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని కమల్ హాసన్ తన సొంత బ్యానర్లో నిర్మించడం మరో విశేషం. తాజాగా ఈ చిత్రాన్ని అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తె జాన్వీ కపూర్ నెట్ ఫ్లిక్స్ లో వీక్షించి తన రివ్యూను కూడా పంచుకుంది. %-% సినిమా చాలా ఆలస్యంగా చూసాను. కానీ ఈ ఏడాదిని ఓ మంచి సినిమాతో ముగిస్తున్నాను అని పేర్కొంది. సినిమాలో ప్రతీ సన్నివేశం భావోద్వేగంతో నిండి ఉంది. సినిమా నా హృదయాన్ని కదలించింది. ఎమోషన్స్ నా హృదయాన్ని బరువెక్కించాయంది. శివ కార్తికేయన్, సాయి పల్లవని నటనను ప్రశంసించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. జాన్వీ కపూర్ దేవర సినిమాతో టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకుంది. ఆ సినిమా సెట్స్ లో ఉండగానే రామ్ చరణ్ సరసన ఛాన్స్ అందుకుంది. అయితే జాన్వీ కోలీవుడ్ ఎంట్రీ ఎప్పుడు అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. ప్రస్తుతానికి టాలీవుడ్, బాలీవుడ్ చిత్రాల్లోనే కొనసాగే ప్రణాళికతో ముందుకెళ్తుంది. మామ్ లా అమ్మడు అన్ని భాషల్లోనూ నటించాలనే ఆశతోనూ ఎదురు చూస్తోంది. అయితే అందుకు డాడ్ బోనీ కపూర్ గ్రీన్ సిగ్నెల్ ఇవ్వాలి. ఆయన సూచనలు సలహాల మేరకే ఎంపికలు జరుగుతున్నాయి.







# 21వ శతాబ్దపు ప్రపంచ అత్యుత్తమ నటుల జాబితాలో ఇండియా నుంచి ఇర్ఫాన్ ఖాన్‌చోటు!

21వ శతాబ్దపు 60 మంది ఉత్తమ నటుల జాబితాను బ్రిటీష్ ఆన్ లైన్ మీడియా సంస్థ 'ది ఇండిపెండెంట్' విడుదల చేసింది. ప్రపంచంలోనే అత్యుత్తమ నటుల జాబితాలో ఇండియా నుంచి కేవలం ఒకే ఒకరికి చోటు దక్కింది. అమితాబ్, షారుక్, కమలహాసన్ లాంటి నటులకు కూడా ఈ జాబితాలో స్థానం దక్కలేదు. ఈ లోకంలోనే లేని ఇర్ఫాన్ ఖాన్ కు ఆ ఘనత దక్కింది. 60 మంది ఉత్తమ నటుల జాబితాలో ఇర్ఫాన్ ఖాన్ కు 41వ స్థానం దక్కింది. 2020 ఏప్రిల్ 29న ఇర్ఫాన్ ఖాన్ మృతి చెందారు. న్యూరో ఎండోక్రైన్ ట్యూమర్ అనే వ్యాధి కారణంగా ఆయన చనిపోయారు. ఈ వ్యాధికి చికిత్స కోసం ఇర్ఫాన్ ఖాన్ కొన్ని నెలల పాటు యూకేలో ఉన్నారు. ఆయన పూర్తిగా కోలుకుంటారని అందరూ భావించారు. యూకేలో చికిత్స తీసుకుని ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత ఆయన ముంబైలోని వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. తాను చివరగా నటించిన 'ఆంగ్రేజీ మీడియం' షూటింగ్ సమయంలో కూడా అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. దీంతో, కొన్ని రోజుల పాటు బ్రేక్ తీసుకుని... ఆ తర్వాత షూటింగ్ పూర్తి చేశారు. ఆ తర్వాత ఆయన అనారోగ్యం నుంచి కోలుకోలేకపోయారు. చికిత్స పొందుతూనే 2020 ఏప్రిల్ 29న కన్నుమూశారు.

# డ్రగ్స్ వద్దే వద్దు

## డార్లింగ్ ప్రభాస్ సందేశం



డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. డ్రగ్స్ వలన జరిగే అనర్థాలను వీడియోలో వివరించారు. 'లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు.. కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది. మనల్ని ప్రేమించే, మనకోసం బతికేవాళ్లు మనకున్నారు. అలాంటప్పుడు జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ మనకు అవసరమా? డార్లింగ్స్.. ఇక నుంచి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నో చెప్పండి. ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలైతే 8712671111 నెంబర్‌కు కాల్ చేసి చెప్పండి. డ్రగ్స్ బాధితులకు తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా అండగా ఉంటుంది. బాధితులు త్వరగా కోలుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది' అని ప్రభాస్ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు..

# టాప్ ప్లేస్ కి దగ్గరలో మీనాక్షి

తెలుగు తెరపైకి శ్రీలీల .. కృతి శెట్టి ఇద్దరూ కూడా రాకెట్ స్పీడ్ తో దూసుకుని వచ్చారు. ఆరంభంలో హిట్లు కొట్టిన ఈ భామలు ఇద్దరూ కూడా ఇప్పుడు ఫ్లాపులతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా చిన్న సినిమాతో తన కెరియర్ ను మొదలుపెట్టిన మీనాక్షి చౌదరి, నిదానంగా కుదురుకుంటూ ఉండటం ఇప్పుడు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పెద్ద హీరోల జోడీగా అవకాశాలు అందుకుంటూ వెళుతుండటం విశేషం. 'గుంటూరు కారం' సినిమాలో మీనాక్షి చౌదరి పాత్ర నామమాత్రంగానే కనిపిస్తుంది. కానీ గ్లామర్ పరంగా ఆమె అందరి దృష్టిని ఆకర్షించింది ఈ సినిమాతోనే. ఇక ఇటీవల వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా హిట్ కావడం కూడా ఆమె కెరియర్ కి హెల్ప్ అయింది. ఈ సినిమాను ఆడియన్స్ ఇంకా మరిచిపోకముందే, వెంకటేశ్ సరసన చేసిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా, ఈ పండుగకి థియేటర్లలో దిగిపోనుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పాటలు ఇప్పటికే జనంలోకి దూసుకుని వెళ్లాయి. అటు మాస్ ను .. ఇటు ఫ్యామిలీ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకుని రూపొందిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మీనాక్షిని పాత్రకి ప్రాధాన్యత ఉన్నట్టుగా తెలుస్తోంది. సినిమా హిట్ అయితే ఆమె టాప్ పొజీషన్ కి వెళ్లడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక తెలుగులో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న ఐశ్వర్య రాజేశ్ కూడా ఈ సినిమా హిట్ అయితే ఇక్కడ కుదురుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి

